ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 20 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79


## మరింత ఆలస్యం కానున్న అన్ని బైకుల్లో ఏబీఎస్

అన్ని ద్విచక్ర వాహనాల్లో జనవరి 1 నుంచి యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్స్ (ఏబీఎస్) తప్పనిసరి చేయడానికి ఉద్దేశించిన గడువును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసే అవకాశం ఉంది. ప్రధాన ద్విచక్ర వాహన తయారీ కంపెనీలతో జరిగిన అనేక రౌండ్ల చర్చల తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఏబీఎస్ అమలుకు మరింత సమయం కావాలని కంపెనీలు కోరాయి. ఈ ఏడాది జూన్‌లో ఏబీఎస్ తప్పనిసరి నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ, ఇంత తక్కువ సమయంలో అవసరమైన మార్పులు చేయడం, విడిభాగాల లభ్యత వంటి సమస్యల గురించి కంపెనీలు ప్రభుత్వానికి వివరించాయి. దీనికోసం కనీసం ఏడాది సమయం కావాలని అభ్యర్థించాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# 26న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్?




- అన్నీ కుదిరితే అవకాశం ఉన్నదని ఊహాగానాలు
- 24న హైకోర్టులో విచారణ
- ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని చెప్పనున్న రాష్ట్ర ప్రభుత్వం!
- గ్రామ పంచాయతీల్లో 50 శాతానికి లోబడి బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ.. గురు లేదా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించనున్నట్టు అధికారవర్గాల సమాచారం.

హైదరాబాద్

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఎన్నికల నిర్వహణకు ఆయా శాఖలు, విభాగాల పరంగానూ సన్నాహాలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. దీంతో ఈ నెల 26న గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతోంది. గ్రామ పంచాయతీల్లో 50 శాతానికి లోబడి బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ.. గురు లేదా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించనున్నట్టు అధికారవర్గాల సమాచారం. ఈ నివేదిక అందగానే దానిని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు అందజేసి, వెంటనే జిల్లాల్లో ఆయా పంచాయతీల వారీగా జనాభా ఆధారంగా రిజర్వేషన్ల - మిగతా2లో

# సాయి మార్గంలో నడుద్దాం

శ్రీసత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోదీ పిలుపు

- భగవాన్ ప్రేమతత్వం, సేవాస్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నాయి
- బాబా బోధనలు పుస్తకాలు, ఆశ్రమ గోడలకే పరిమితం కాలేదు
- విద్య, ఆరోగ్యం, సేవా రంగాల్లో ఆయన కార్యక్రమాలు కోట్ల మంది గుండెల్లో నిలిచాయి
- గుజరాత్ భూకంప సమయంలో సత్యసాయి సేవాదళ్ సేవలు నిరుపమానం
- బిల్లింగ్ కౌంటరే లేని ఆసుపత్రుల ద్వారా సేవలు సత్యసాయి ట్రస్టుకే సాధ్యం
- పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- సెంట్రల్ ట్రస్టు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని
- సత్యసాయి జ్ఞాపికగా రూ. వంద నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల
- హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, సచిన్, ఐశ్వర్యారాయ్

3



# మహిళలు తలెత్తుకునేలా తెలంగాణ సారె



- చీరల పంపిణీ కార్యక్రమంలో సీఎం
- ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి చీర అందజేస్తాం
- రెండు విడతల్లో కోటి మందికి పంపిణీ
- 'మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి'పేరిట కార్యక్రమాలు
- మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్ ద్వారా మార్కెటింగ్
- ఎస్‌హెచ్‌జీల మహిళలతో వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్

రాష్ట్ర మహిళలు ఆత్మ గౌరవంతో తలెత్తుకునే విధంగా 'తెలంగాణ సారె'కార్యక్రమాన్ని తలపెట్టామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. వారి కోసం పలు కార్యక్రమాలు చేపడుతోంది. అవకాశం ఉన్న చోటల్లా ప్రోత్సహిస్తోంది. ఆడబిడ్డలకు పుట్టింటి వాళ్లు, అన్నదమ్ములు సారె, చీర పెట్టడం సంప్రదాయం. దీన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తోంది..'అని చెప్పారు. - మిగతా2లో



## సేంద్రియ వ్యవసాయంలో గ్లోబల్ హబ్‌గా భారత్

- రైతన్నలు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలి
- రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో పెనుముప్పు
- ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన
- పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత సొమ్ము విడుదల
- దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలో రూ.18 వేల కోట్లకుపైగా జమ

వివరాలు 3లో..

## త్వరలో అందుబాటులోకి కొత్త ఆధార్




- కార్డుపై ఫొటో, క్యూఆర్ కోడ్ మాత్రమే..
- అడ్రస్ మార్పు ఇక ఈజీ
- ఆన్‌లైన్ సమావేశంలో ఉడాయ్ సీఈవో భువనేశ్ కుమార్

3

## ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం, 2021 రద్దు




- సుప్రీంకోర్టులో కేంద్రానికి ఎదురుదెబ్బ
- 4 నెలల్లో జాతీయ ట్రిబ్యునల్ కమిషన్ ఏర్పాటుకు కోర్టు ఆదేశం
- పిటిషనర్లు సవాలు చేసిన చట్టంలోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలను, న్యాయవ్యవస్థ స్వేచ్ఛను ఉల్లంఘించాయి

# భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా




'2047 విజన్' రూపకల్పన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

- రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటడమే లక్ష్యం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన సీఎం రేవంత్‌రెడ్డి కల
- అన్ని శాఖలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తీసుకురావాలి

హైదరాబాద్

తెలంగాణ గత రెండేళ్లలో సాధించిన ప్రగతి, రాష్ట్ర భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన సీఎం రేవంత్‌రెడ్డి కల. దీన్ని సాకారం చేసే దిశగా ప్రతీ ఒక్కరం అడుగులు వేస్తున్నాం, ఈ లక్ష్య సాధనలో అందరినీ భాగస్వాములు చేసి సమగ్ర డాక్యుమెంట్ రూపొందించే బాధ్యతను సీఎం నాకు అప్పగించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ప్రభుత్వం ఐఎస్‌బీతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్లోబల్ సమ్మిట్ వచ్చేనెల 8, 9 తేదీల్లో జరగనుంది. అన్ని శాఖలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తీసుకురావాలి'అని భట్టి అధికారులకు సూచించారు. బుధవారం ప్రజాభవన్‌లో అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ఏర్పాటు చేసిన '2047 రైజింగ్ విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్'సమావేశంలో భట్టి ప్రసంగించారు. రెండేళ్లలో ఏం చేశామని - మిగతా2లో

## ఉపాధి హామీ పనిదినాల్లో తగ్గుదల

పథకానికి కేంద్రం తూట్లు 3

# ఇండ్లు లేని నిరుపేద రజక కులస్తులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

గోపి రజక
ఉచిత విద్యుత్ బకాయిలు విడుదల చేయాలి ? నరేందర్
రేవంత్ సర్కార్ ఇందిరమ్మ కలలను సాకారం చేయాలి ?కె.గంగాధర్

**బాసర, నవంబర్ 19( ప్రభాత సూర్య)** కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇండ్లు లేని నిరుపేద రజక కులస్తులు నేటికీ ఎంతో మంది ఉన్నారని అలాంటి వారికి రేవంత్ సర్కార్ గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు .పేదల పెన్నిధి ఎన్నో సంస్కరణలు చేసిన మహానీయురాలు మాజీ ప్రధాని ఇందిరమ్మ ఇండ్లు లేని ఎంతో మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిన ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .నిర్మల్ జిల్లా బాసరలోని రజక సంఘం భవనంలో బాసర మండల అధ్యక్షులు పెద్దొల్ల నరేందర్,బాసర గ్రామ అధ్యక్షులు కె.గంగాధర్ , ఉపాధ్యక్షులు నడిమిన్ల గంగాధర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రజక సంఘం సీనియర్ నాయకులు సిహెచ్.సాయినాథ్ ,రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల గంగాధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నడిమిన్ల గంగాధర్,జిల్లా గౌరవ అధ్యక్షులు మంగిడి గంగాధర్, జిల్లా అధ్యక్షులు అరుగుల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకంటి రాజేష్,జిల్లా యూత్ అధ్యక్షులు నడిమిన్ల బోజన్న ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ గత ఈ ప్రభుత్వం కొనసాగిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం . కాని దాదాపుగా 18 నెలలు కావస్తున్నా విద్యుత్ శాఖకు బకాయిలు చెల్లించకపోవడంతో రజక వృత్తి దారులపై విద్యుత్ అధికారులు బిల్లులు కట్టాలని ఒత్తిడి చేయడంతో అయోమయంలో పడ్డారని రాష్ట్ర అధ్యక్షులు



గోపి రజక అన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే విద్యుత్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు కె.చంద్రమోహన్,బి.అశోక్ ,టి.దేవదాష్ ,డి.పోశెట్టి ,ఈ.ప్రకాష్ ,బి. దేవదాస్ ,కె. దేవదాస్, వైరెడ్డి , కె.అశోక్ ,వై.శ్రీనివాస్, ఇలపురం బోజన్న,పి.నరేంధర్ ,అరుగుల రాములు,మరిపెద్ద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం" పై క్షేత్ర దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19( ప్రభాత సూర్య):** యాంత్రీకరణ (న్యూమాటిక్ ప్లాంటార్)తో సాగుచేసిన అధిక సాంద్రత ప్రత్తి పై క్షేత్ర దినోత్సవం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం. యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని దేవిరెడ్డిగూడెం గ్రామంలో అభ్యుదయ రైతు,జైపాల్ చేనులో కేంద్రీయ ప్రత్తి పరిశోధనా సంస్థ ప్రత్యేక ప్రాజెక్ట్‌లో భాగంగా "అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం" పై క్షేత్ర దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ డి. శ్రీలత మాట్లాడుతూ, అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం ప్రాజెక్ట్ వివరాలను రైతులకు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ పద్ధతిని విస్తరించాలని సూచించారు. అధిక సాంద్రత సాగులో మొక్కల మధ్య, వరుసల మధ్య దూరాన్ని తగ్గించి, ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా విత్తుకోవాలని తెలిపారు. ఈ విధానంలో ఎకరానికి 25,000 నుండి 35,000 వరకు మొక్కలు ఉండేలా చేస్తే, వర్షాధారంగా ఎకరాకు 9 నుండి 13 క్వింటాల వరకు దిగుబడులు పొందవచ్చని చెప్పారు. ఈ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరానికి ?5,000 రైతుల ఖాతాలలో జమ చేస్తుందని తెలిపారు.




ఒకేసారి ప్రత్తిని ఏరడం వల్ల గులాబీ రంగు కాయ తొలిచే పురుగు వలన నష్టం తగ్గుతుందని వివరించారు. ఏవో పూజ మాట్లాడుతు రైతులు పత్తి అమ్మే విధానాన్ని కాపస్ కిసాన్ యాప్ లో ఏ విధంగా నమోదు చేయాలో తెలిపారు. ఎఫ్ పిఓ చైర్మన్ పుష్పరెడ్డి న్యూమాటిక్ ప్లాంటార్ తో ప్రత్తి మాట్లాడుతూ ,న్యూమాటిక్ ప్లాంటార్ ను ఉపయోగించి అధిక సాంద్రత ప్రత్తి సాగు చేయటం వలన 40 శాతం వరకు కూలీ ఖర్చులు ఆదా అయ్యాయని, విత్తనం సమాన దూరం సమాన లోతులో పడి మొలకశాతం పెరగడంతో పాటు పంట దఫా దఫాలుగా కాకుండా ఒకేసారి పంట చేతికి వచ్చింది అని



అన్నారు. సెక్రటరీ మేఘారెడ్డి, రైతు గుత్తా శేఖర్ రెడ్డి, అంజిరెడ్డి, మధుకర్ రెడ్డి శాస్త్రవేత్తలు గ్రామాలలోనికే వచ్చి రైతులకు ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి గురించి చెప్పడం ఆనందంగా ఉందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారీ,పి.స్వప్నిక,రాశి సీడ్ కంపెనీ ప్రతినిధి రాజు, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. తదుపరి అధిక సాంద్రత పత్తి పంటను సందర్శించి,ఆనందం వ్యక్తపరిచారు. న్యూమాటిక్ ప్లాంటార్ ను ఉపయోగించి అధిక సాంద్రత విధానంలో ప్రత్తి సాగుచేయుటకు రైతులు సంసిద్ధత వ్యక్త చేశారు.

# రాపర్తి సురేష్ గౌడ్ మృతి బాధాకరం

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు - ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి సురేష్ గౌడ్ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, దోనూరి జైపాల్ రెడ్డి, నోముల మాధవరెడ్డి,అందే యాదయ్య యాదవ్, రాత్తి పెల్లి యాదయ్య, మూసా ఖాన్, గుడిగంటి



రాజు గౌడ్, ముస్తఫా ఖాన్, చిలువేరు శంకర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, వీరమల్ల ఆంజనేయులు గౌడ్, శికిల మెట్ల సాయి, ఎండి



హర్షద్, ఇమ్రాన్, నజీర్, కొత్తగూడెం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో అన్ని సాధ్యం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 19 ప్రభాత సూర్య** ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ "జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి గరీబి హఠావో నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీన్యురాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది




సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు,బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. హపిజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింగల్ రెడ్డి ని సన్మానించిన

కొండమడుగు గ్రామ పెద్దలు



**బీబీనగర్, నవంబర్ 19( ప్రభాత సూర్య ):** బీబీనగర్ మండల కొండమడుగు గ్రామంలో దాతలు గోలి పింగల్ రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న గ్రామ పోచమ్మ దేవాలయం దాదాపు పూర్తయిన సందర్భంగా మర్యాదపూర్వకంగా పింగల్ రెడ్డి ని కలిసి సన్మానించిన కొండమడుగు గ్రామ పెద్దలు. ఈ సందర్భంలో కొండమడుగు గ్రామంలోని సాయిబాబా దేవాలయం నుండి అయ్యప్ప దేవాలయం వయా చత్రకని గూడెం వెళ్లే దారిని బీటీ రోడ్డు ను నిర్మించాలని కోరిన గ్రామ పెద్దలు. సానుకూలంగా స్పందించిన గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు,గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య,బీబీనగర్ మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు, ఎరుకల బిక్షపతి, జల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**రామడుగు, నవంబర్ 19(ప్రభాత సూర్య):** రామడుగుజిమండల కేంద్రంలో బుధవారం రోజున రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (తాజా మాజీ ఎంపీపీ) జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో భారత్ రత్న, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా రామడుగు లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలేసి పండ్లు,సీట్లు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లేదు అని నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూ కుటుంబ చరిత్రపై అపవాదులు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇందిరా గాంధీ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందారని మన శత్రు దేశమైన పాకిస్తాన్ పై ఇందిరమ్మ విజయం సాధించి బాంగ్లాదేశ్ ఏర్పాటు చేయడంలో విజయం సాధించారని, ఆమె ప్రపంచంలో శక్తి వంతమైన మహిళగా గుర్తింపు పొందడం దేశంలో అపార ఖాలిగా వాజపేయి లాంటి ప్రతిపక్ష నేతలు సైతం మెచ్చుకునే స్థాయిలో పాలన సాగించారని అన్నారు. ఇందిరమ్మ తన పాలనా కాలంలో గరిబీ హఠావో నినాదంతో పేదలకు మంచి చేసేందుకు ఎంతో కృషి చేశారని బ్యాంక్ ల జాతీయకరణ, భూముల పంపిణీ, రాజ భరణల రద్దు, 20 సూత్రల పథకం, పేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం లాంటి అనేక అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. నేడు మోడీ, షా నేతృత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూ కుటుంబలపై దుష్ప్రచారం చూస్తున్నాయి, తప్పుడు సమాచారం తో యువత ను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. నెహ్రూ, గాంధీ లేకుండా వారి త్యాగాలు లేకుండా నేడు భారత దేశానికి స్వాతంత్ర్యం రాలేదని ఆయన అన్నారు.. నేటి యువత కు కాంగ్రెస్ పార్టీ చరిత్ర, ఇందిరమ్మ త్యాగాలు, నెహ్రూ, గాంధీ కుటుంబాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ హత్యకు గురై నాలుగు దశాబ్దాలు దాటినా కూడా ఇంకా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని అన్నారు. ప్రజల నుంచి గాంధీ కుటుంబాన్ని విడదీయలేరని అన్నారు. ఈ కార్యక్రమం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి,మాజీ సర్పంచులు కోల రమేశ్, కాడే శంకర్ ,బాబు లక్ష్మణ్, మాణిక్యం, మారుతి, సత్యం, వేణుగోపాల్, సంజివి నర్సింగ్ బాబు,శీను ,లక్ష్మణ్ ,అజయ్ ,వేణు ,మనిష్ ,సాయి, జగన్, మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, జిల్లా నాయకులు ,మండల నాయకులు ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి

## బీసీ జేఏసీ జిల్లా కమిటీ ఎన్నిక.



**నల్గొండ నవంబర్ 19 ప్రభాత సూర్య** జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక సమావేశం జిల్లా బీసీ జేఏసీ కార్యాలయంలో బుధవారం బీసీ జేఏసీ చైర్మన్ మునాసు ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు, బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొని నల్గొండ జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ గా కట్టెకోలు దీపేందర్ ని, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్గా అయితగోని జనార్దన్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీసీ జేఏసీ కమిటీని జేఏసీ చైర్మన్ మునాసు ప్రసన్నకుమార్ నియమించారు. గౌరవ సలహాదారులుగా చీర పంకజ్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా సుంకరి మల్లేష్ గౌడ్, గుంటోజు వెంకటాచారి, చిలకరాజు చెన్నయ్య, పర్వతాలు, జిల్లా వర్కింగ్ చైర్మన్గా మిర్యాల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గజ్జి అజయ్ కుమార్ యాదవ్, కో ఆర్డినేటర్ గా చెన్నూరి భరద్వాజ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా గడగోజు విజయ్, ఆనంతుల నాగరాజ్ గౌడ్, కన్వీనర్లుగా పాల్వాయి రవి, కర్నాటి యాదగిరి, తలారి యాదగిరి, కో కన్వీనర్లుగా ఏరుకొండ హరి, పగిళ్ళ సైదులు, వైస్ చైర్మన్ లుగా వడ్డెబోయిన రామకృష్ణ, చిలకరాజు సతీష్, మార్గం సతీష్, పొగాకు నాగరాజు, పట్టణ అధ్యక్షులుగా పుట్ట వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులుగా చెన్నోజు రాజు, యూత్ జేఏసీ పట్టణ అధ్యక్షులుగా మల్లెబోయిన సతీష్ యాదవ్, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడుగా ఖదీర్ లను నియమించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరు అంకితభావంతో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటానికి తమవంతు బాధ్యతగా భావించి పాల్గొని రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ కులసంఘాల అధ్యక్షులు, వివిధ బీసీ సంఘాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# కోతుల భారీ నుండి ప్రజలను పంట పొలాలను కాపాడాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, నవంబర్ 19( ప్రభాత సూర్య ):** కోతుల భారీ నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో కోతల సంతతి పెరిగి ప్రజలు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోతుల మూలంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా చిన్నాభిన్నమవుతుందని అన్నారు. గ్రామంలో ఇండ్ల మధ్యన ఖాళీ స్థలాలలో కూరగాయలు, పూల మొక్కలు , పండ్ల చెట్లు పెంచుకునే వారని కోతులు బెడద పెరిగినంక మొక్కలకు, చెట్లకు, పండ్ల తోటలకు రక్షణ లేదని వాటిని పెంచిన కోతులు మొత్తం కూడా ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. ఇండ్లల్లో ఉండే గృహినిలపైన, ముసలి వారి పైన స్కూలుకు వెళ్లే విద్యార్థుల పైన కోతులు దాడి చేసి కరిచి గాయపరుస్తున్నాయని అన్నారు. పంట పోలాలు కూడా కోతుల వల్ల నాశనమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అడవులలో ఉండే కోతులు గ్రామాలలో చొరబడి అన్ని రకాల ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎప్పటికైనా ప్రభుత్వం కోతుల నివారణకు తగు చర్యలు చేపట్టాలని అడవుల్లోకి కోతులను పంపించి వాటికి సరైన ఆహారము, నీళ్లను అడవులలో ఏర్పాటుచేసి ప్రజలను కోతుల బాధ నుండి విముక్తి చేసి తగిన రక్షణ కల్పించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ



సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , నాయకులు యండి. జహంగీర్, బొల్లెపల్లి స్వామి, కదారి కృష్ణ , పిట్టల వెంకటేష్ , బోయిపల్లి దామోదర్ రెడ్డి, నీలం వెంకటేష్, రాయపురం రాములు, ఏదునూరి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టులకు చింతల భూపాల్ రెడ్డి జీవితం ఆదర్శం

-అస్తమించిన ఎర్రసూర్యుడికి అంతిమ వీడ్కోలు
-ఎర్రజెండాను కంటికి రెప్పలా కాపాడుకున్న కాపలాదారుడు చింతల భూపాల్ రెడ్డి
-ఆదర్శ కమ్యూనిస్టు చింతల భూపాల్ రెడ్డి
-కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
-సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
-సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు





**చౌటుప్పల్.నవంబర్ 19. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శివర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర సందర్భంగా బుధవారం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు పాల్గొని చింతల భూపాల్ రెడ్డి పార్దేవదేహానికి పూలమాలవేసి అశ్రునివాళులు సమర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆదర్శ కమ్యూనిస్టు అంటే చింతల భూపాల్ రెడ్డి నిదర్శనమని అన్నారు. అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి హత్య అనంతరం చౌటుప్పల్ ప్రాంత ఉద్యమం ఎదుర్కొన్న సమయంలో పార్టీకి అంది వచ్చిన నికార్సైన మార్క్సిస్ట్ కార్యకర్త చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు .ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా బ్రతికి చూడు దాని విలువ తెలుస్తుందని,ఈ రోజుల్లో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుల కాలంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన నేత పేదల సమస్యలపై పోరాటాల రూపకర్త, కార్మిక కర్షక నాయకులు శత్రువుతో కూడా ప్రేమించబడి గుణం కలిగిన వాడు యువ కార్యకర్తల తయారీదారుడు, ఎర్రజెండాను కార్యకర్తల ను కంటికి రెప్పల కాపాడుకున్న కాపలాదారి, శత్రువులాల్లో కూడా అభిమానులు కలిగిన నాయకుడు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ...చింతల భూపాల్ రెడ్డి తొలి రోజుల్లో ఒకపక్క కాంగ్రెస్ దాడులు, మరోపక్క పీపుల్స్ వారు దాడుల నిర్బంధాలకు ఎదురొడ్డి చౌటుప్పల్ మండలంలో సిపిఎం పార్టీని నిలబెట్టడంలో ముఖ్య భూమిక పోషించిన నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... చౌటుప్పల్ లో యువజన ఉద్యమంలో ముందు వరుసలో ఉండి ఆ తర్వాత ఈ ప్రాంతంలో వెలసిన అనేక పరిశ్రమలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా బ్రతుకుతెరువు కోసం పనికి వచ్చిన వాళ్ళ సమస్యలపై ఎటువంటి భేదం లేకుండా స్పందించి ఆపదలు ఆదుకున్న నాయకుడు కార్మికుల పక్షాన నిలబడి ,వాళ్ళ హక్కుల కోసం నిరంతరం కృషి చేసి పార్టీని నిలబెట్టిన నాయకుడని అన్నారు. చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర లో వేలాదిమంది ఆయన అభిమానులు పాల్గొని చౌటుప్పల పురవీధుల గుండా కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం వద్ద నివాళులర్పించి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూ రీ మల్లేష్ ,మాటూరు బాలరాజు, బూరుగు కృష్ణారెడ్డి ,ఎండి పాషా, గంగాదేవి సైదులు ,గోశిక కరుణాకర్ ఆనగంటి వెంకటేష్, విప్లవై వెంకటేష్, చింతల దామోదర్ రెడ్డి ,పాండు, చీర్క సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, కుమారుడు చింతల విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి ,అవ్వారి గోవర్ధన్, రాగిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, చీరిక అలివేలు, చింతల సుదర్శన్, బత్తుల విప్లవ్ ,ఉష్కాగుల రమేష్ ,జటంగి కృష్ణ, వేలాదిమంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అనేక త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ

( భారత కమ్యూనిస్టు పార్టీ )
'ప్రపంచం మొత్తం కమ్యూనిస్టు వైపు ఆలోచిస్తోంది ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యిమందితో సమానం"
బస్సు ప్రచార జాతాలో మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**గట్టుప్పల్, ప్రభాత సూర్య. నవంబర్.19** దేశంలో పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ అని నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 100 ఏళ్ల జరుపుకుంటున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 15న గద్వాల్ నుండి ఖమ్మం వరకు సాగుతున్న సిపిఐ ప్రచార బస్సు జాత బుధవారం గట్టుప్పల్ మండలానికి చేరుకుంది. స్థానిక కమ్యూనిస్టు నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి జాతాను ఘనంగా స్వాగతించారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రాబల్యం మరింత పెరుగుతోంది. ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వం వైపే చూస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ. పేదల మీద దాడి చేసే కేంద్ర ప్రభుత్వ చట్టాలకు ఎప్పటికప్పుడు సిపిఐనే ఎదురు నిలిచింది," అని అన్నారు. అలాగే, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సాధనలో సిపిఐ చేసిన అలుపెరుగని పోరాటాలను గుర్తుచేసుకున్నారు. "నల్గొండ జిల్లాలో నిజాం నిరంకుశ పాలన, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేస్తూ పోరాడారు. ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త వెయ్యిమందితో సమానం. పత్తి కొనుగోళ్లలో సిసిఐ ఎకరానికి 7 క్వింటాల పరిమితి విధించడం పేద రైతులకు ఇబ్బంది కరం. కేంద్రం వెంటనే పత్తి కొనుగోలు విధానాన్ని మార్చాలి," అని మండిపడ్డారు. ఈనెల 26న ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సహా కార్యదర్శి బుడిగపాక జగన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, చాపల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, , రాపోలు సత్తయ్య, యాదయ్య, లక్ష్మయ్య, ముత్యం, శేఖర్, కారింగు శ్రీను, గోస్కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దుకాణాలను తొలగించాలని

:పాదా చారుల ఆరోపణ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 19:** హత్నూర మండలం కాసాల దౌల్తాబాద్ ప్రధాన రహదారి పై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని కాసాల గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న గతంలోనే హెచ్చరించి నోటీసులు జారీ చేసిన దుకాణాలను మాత్రం తీసివేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ దుకాణాలు ఏర్పాటు చేయడం వలన వచ్చిపోయే వాహనదారులకు, బస్సులకు, పాదా చారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. దుకాణాలను అక్రమంగా ఏర్పాటు చేసుకోవడమే కాకుండా వాటి ముందు స్టాండ్లను,బండ్లను నిలిపి పాదా చారులకు నడవ రాకుండా ఇబ్బంది కరంగా మారాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు మార్లు ఆర్ అండ్ బి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో పాదా చారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈరోజు హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు అక్రమంగా రోడ్డుపై వెసిన దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. వారం రోజుల్లోపు రోడ్డుపై వేసిన అక్రమ దుకాణాలను తీసివేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా కాసాల గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఈ విషయమై గతంలోనే ఆర్ అండ్ బి అధికారులు ఎంక్వయిరీ నిర్వహించి రోడ్డుపై వేసిన దుకాణాలను వెంటనే



తొలగించాలని వారిని హెచ్చరించిన ఇప్పటివరకు దుకాణ సముదాయాన్ని తీసివేయలేదని ఆమె తెలిపారు. అలాగే వారికి గ్రామ పంచాయితీ నుండి నోటీసులు కూడా జారి చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న తెలిపారు.

## జాతీయస్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన బోయ ఉమేష్

-రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో మెరిసిన బోయ.ఉమేష్,గాళ్ళ అశోక్
-క్రీడలతో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి....
-ఫిజికల్ డైరెక్టర్లు కిన్నర వెంకటరావు,గౌర వెంకటేష్ లకు అభినందనల వెల్లువ
-తూప్రాన్ పేట ఎంజేపీటీ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్





**చౌటుప్పల్.నవంబర్ 19. ప్రభాత సూర్య** :భద్రాది కొత్తగూడెం ఏదుల బయ్యారంలో ఈనెల8,9, 10,11 తేదీలలో జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ 2025-26 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల,కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బి ఉమేష్, పదవ తరగతి చదువుతున్న జి అశోక్ లు కబడ్డీ క్రీడలో హైదరాబాద్ జట్టు తరుపున పాల్గొని మొదటి స్థానంలో నెగ్గినట్లు ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బి.ఉమేష్ జాతీయస్థాయి స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి బి. ఉమేష్ ను ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ శాలువాతో ఘనంగా సన్మానించి విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో నెగ్గి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడానికి కృషిచేసిన ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అండ్ ఎన్.ఐ.ఎస్ కోచ్ కిన్నెర వెంకటరావు,ఫిజికల్ డైరెక్టర్ గౌర వెంకటేష్ లను ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్ అభినందించారు.ఏటీపీ షబానా బేగం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జి అశోక్, బి ఉమేష్ లను అభినందించి జాతీయస్థాయి క్రీడల్లో విజయం సాధించి ఎంజేపీటీ విద్యాసంస్థలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## చిన్నారుల భవిష్యత్తు కోసం లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేసిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మృతి చెందిన పిల్లల భవిష్యత్తు కోసం అదనంగా లక్ష రూపాయల సహాయాన్ని అందిస్తానని మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫిక్స్ డిపాజిట్( ఎఫ్డి) బాండ్ రూపంలో కార్యకర్తల ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు నిరుపేద కుటుంబాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నర్సింహ్మా, సీనియర్ నాయకులు, చెక్క నర్సింహ్మా బైకని నరేందర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్, మాజీ వార్డు మెంబర్ బోయినినర్సింహ్మా, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు జున్ను, చింతల లింగస్వామి, మినుగు గోపాల్, ఏపూరి శివయ్య,దుర్గం ముత్యాలు, పెద్దగోని వెంకటేష్, పెద్దగోని కృష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కి నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్




**హైదరాబాద్, నవంబర్ 19( ప్రభాత సూర్య):** స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్.

## "గ్రంథాలయంలో ముగ్గులు, మేహేంది పోటీ నిర్వహణ"



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 19 :** జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి సి.వసుంధర అధ్వర్యంలో నేడు "గ్రంథాలయంలో ముగ్గులు, మేహేంది పోటీ" నిర్వహించడం జరిగింది. వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పోటీలో సీనియర్,జూనియర్ స్థాయిలలో హాజరైన విద్యార్థులు వారి ప్రతిభను ముగ్గుల మరియు మేహేంది పోటిలో ప్రదర్శించారు. అనంతరం న్యాయ నిర్ణేతలచే విజేతలను దశల వారిగా నిర్ణయించబడింది. వారం రోజుల పాటు చేపట్టిన జాతీయ గ్రంథాలయ వారోత్సవముల వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానం రేపు ముగింపు రోజున ఉదయం బహుమతి ప్రధానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయినులు హాజరయ్యారు. మరియు విద్యార్థిని,విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గోన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం**
**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి**
**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ**
**త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం**

**తుర్కయంజాల్,నవంబర్ 19, ప్రభాత సూర్య:** లిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు. ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....
రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ



సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం చూపు కమ్యూనిజం వైపే.

**సిపిఐ చరిత్రలో ఎన్నో సమరశీల పోరాటాలు.**
**ఒక్క సీపీఐ కార్యకర్త వంద మందితో సమానం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**
**బాలనరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.**
**వంద సంవత్సరాల ముగింపు**
**బహిరంగ సభ ప్రచార జాతకు ఘన స్వాగతం.**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19( ప్రభాత సూర్య )** ప్రపంచం చూపంత కమ్యూనిస్టుల వైపే ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం సిపిఐ ఎల్లప్పుడు పోరాడుతుందని అన్నారు. ఈనెల 15న గద్వాల నుంచి ఖమ్మం వరకు ప్రారంభమైన ప్రచార బస్సు జాత బుధవారం మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు, గట్టుప్పల్,సంస్థాన్ నారాయపురం చౌటుప్పల్ మండలాల మీదుగా కొనసాగింది. సంస్థాన్ నారాయణపురం మండలానికి చేరుకున్న సందర్భంగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టజీవుల సమస్యల పరిష్కారానికై సిపిఐ గర్జించే గొంతుకై నిలబడుతుందన్నారు. ఎకరానికి పత్తి 12 క్వింటాలు అమ్మాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం 7 క్వింటాలకు పరిమితం చేసి మిగిలిన పత్తిని పరోక్షంగా దళారులకు అమ్మే



విధంగా చేస్తూ వారిని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. 45 సంవత్సరాల క్రితం పెత్తందారుల గడీల ముందు నుండి చెప్పులు వేసుకుని పోలేని పరిస్థితి ఉండేదని, ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం కావాలని అందరూ సమానంగా బతకాలని వారి కోసం సిపిఐ పోరాటాలు చేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా అనేక పోరాటాలలో ముందు ఉందన్నారు ఒక సిపిఐ కార్యకర్త 100 మందితో సమానం అన్నారు. ప్రపంచమంతా సిపిఐ వైపు చూస్తున్నారని 100 సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలను నెమరు వేసుకొని ఈ దేశంలో బలమైన పార్టీగా సిపిఐ నిలుస్తుందన్నారు. ఈ నెల 26న ఖమ్మంలో జరగబోయే



100 సంవత్సరాల ముగింపు సభ దేశ, రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెడుతుందన్నారు. ఈ సభకు సిపిఐ కార్యకర్తలు కార్మికులు కర్షకులు శ్రామికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎండి ఇమ్రాన్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు మంచాల జంగయ్య,మంచాల సైదులు,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య,సుర్వి నరసింహ,పందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు

**: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**
**కలెక్టరేట్లో ఘనంగా వయోవృద్ధుల వారోత్సవాలు.**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 19 :** వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు 2025 ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వయోవృద్ధులు మన సమాజానికి అపారమైన జ్ఞాన భాండాగారమని వారి అనుభవాలు, మార్గదర్శకాలు భవిష్యత్ తరాల నిర్మాణానికి దిక్సూచి లాంటివి అని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చట్టాల పై సమగ్ర అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులను ఆమె సూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 జిల్లాలో పటిష్టంగా అమలు అవుతుందన్నారు ఈ చట్టం అమలు కోసం జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఈ చట్టం ద్వారా పరిష్కరించిన వివిధ కేసుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. వివిధ రంగాలలో పనిచేసిన వయోవృద్ధులు వారి అనుభవాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోనారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వయోవృద్ధుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం




**సంస్థాన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలను మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి,నివాళులు అర్పిస్తూ కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచినా అని చెప్పారు. గరీబీ హటావో, హరిజన గిరిజన, సంక్షేమాలు బ్యాంకుల జాతీయకరణ రాజభరణాల రద్దు సంస్కరణలు తీసుకొచ్చి దేశములోనే మహోన్నతమైన మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయురాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి కారంటోత్ బిక్షపతి నాయక్,కార్యదర్శి నోముల మాధవరెడ్డి,మండల నాయకులు ఉప్పల లింగస్వామి,దోనూరు జైపాల్ రెడ్డి, ఎండి అక్బర్ అలీ, సుర్వి ముత్యాలు,యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరంటోతు రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బాలగోని మల్లేష్ గౌడ్, రవికుమార్, అబ్బనగోని వంశీ యాదవ్, శేఖర్, పర్సనబోయిన నరసింహ, కేసాని దిలీప్, సింగం కృష్ణ, గార్లపాటి వెంకటేశం గుప్తా, చిలువేరు నరసింహ, మినుగు గోపాలు, సుభాష్ గౌడ్, చిలువేరు పాలా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబనికి క్వింటాల్

**గట్టుప్పల. ప్రభాతసూర్య. నవంబర్19గట్టుప్పల** మండల కేంద్రం లో ఇటీవల పగిల్లా శంకరయ్య మృతి చెందడం తో వారి కుటుంబ సబ్యులను బుధవారం ఈ ఎల్ వి. బాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల అశోక్ వారిని పరామర్శించి క్వింటాల్ బియ్యం అందజేశారు. వారి పిల్లల చదువులకు వారి ఇంటి నిర్మాణానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరిగే శంకర్, బండమీది కిరణ్, పెదగని మనోజ్, పగిల్లా శంకరయ్య, వెంకటయ్య, పెదగాని నాగరాజు ప్రవీణ్ రెడ్డి, మాధగని సందీప్, మకం అజయ్, బొట్ట శ్రవణ్, బండారు



నరేష్, దుబ్బాక వెంకట్, డీజె మహేష్ సాయిబాబా, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం



**చౌటుప్పల్.నవంబర్ 19. ప్రభాత సూర్య :**35వ అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత సమావేశ మందిరంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వయోధికుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సిటిజన్ల సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా వయోధికుల పై వారసుల వేధింపు నివారణ అనే అంశము పై వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల టీజి ఆర్ జె సి గురుకుల పాఠశాల నుంచి వ్యాసరచన పోటీలో పి.నిఖిత ,ఉపన్యాస పోటీలో యం.నీలిమ లు ప్రథమ స్థానంలో గెలుపొంది జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ చేతుల మీదుగా మెమెంటో, ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ అధికారి నరసింహా రావు, డీఈఓ కే సత్యనారాయణ, డి ఆర్ ఓ, అధికారులు , ఆల్ సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశం ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు,చౌటుప్పల మండల శాఖ అధ్యక్షుడు కానుగుల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గోషిక లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మీనారాయణ, బి.అంజయ్య, జి.మురళి, ఐ.విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వద్దు యువత ముందుకు వచ్చి రక్త దానంచేయాలి



**కరీంనగర్ నవంబర్ 19( ప్రభాత సూర్య):** మెగా స్టార్ చిరంజీవి స్ఫూర్తి తో గత 13 సంవత్సరాల నుండి రక్త దాన కార్యక్రమాలు చేస్తున్నామని గాలిపెలి కుమార్ తెలిపారు. కరోనా లాక్ డౌన్ సమయంలో ఎంతో మందికి రక్త దానం చేయించమని, కొన్ని వందల కరోనా వ్యాధి గ్రస్తులకు ప్లాస్మా దానం చేసి, చేయించి బ్రతికించమని అన్నారు. ప్రస్తుతం యువత అపోహల వల్ల రక్త దానానికి ముందుకు రావడం లేదని వారి కోసం ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత తప్పనిసరిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను ఇప్పటి వరకు 54 సార్లు రక్త దానం చేసానని, 7 వేల మంది కి అర్హులకు ప్రత్యేకంగా పరోక్షంగా రక్తం ఇప్పించి ప్రాణాలు కాపాడామని తెలిపారు ప్రతి ఇంటి నుండి ఒక రక్త దాతను తయారు చేయడమే తన ముందున్న లక్ష్యం అని కుమార్ పేర్కొన్నారు. అమ్మ జన్మనిస్తే తాము పునర్జన్మ నిస్తామని, రక్త దానం చేయాలి అనుకునే వారు దయచేసి ఈ నంబర్ కు కాల్ చేయాలని 9959506997 గాలిపెల్లి కుమార్ అన్ని దానాల కన్న రక్త దానం గొప్పదని అన్నారు.

## రామానుజన్ లో మెరిసిన సాందీప్ విద్య కుసుమాలు

**గానుతుల సత్యనారాయణ**




**నల్గొండ నవంబర్ 19 ప్రభాత సూర్య** ప్రతిష్టాత్మకమైన రామానుజన్ టాలెంట్ టెస్ట్ లో నల్గొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్లో చెందిన 12 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ దశకు ఎంపికయ్యారు వారిలో కె. అవినాష్ మూడవ, కే. అక్షిత్ గౌడ్ నాలుగవ, ప్రణీత్ కుమార్ ఐదవ, ఎస్ కే ఆపియా సుల్తానా ఆరవ, పి పూర్ణ శ్రీ ఆరవ, గంజి హర్ష యశ్వంత్ ఏడవ, షేక్ హలీమా సాదియా, కే వరుణ్ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనందున సందీప్ పాఠశాల వ్యవహార్త శ్రీ గానుతుల సత్యనారాయణ రెడ్డి విద్యార్థులను అభినందించారు పాఠశాలలో సాంకేతిక విద్యతో కూడిన సృజనాత్మకత నైపుణ్యాలతో ఉత్తమ బోధన అందిస్తున్నందుకు ఈ ఫలితాలు నిదర్శనం అని దీనికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు

## శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్....




**మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ లో నీ** శిల్పారామం లో ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మరియు డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ఠ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న “ గాంధీ శిల్ప బజార్ “ హస్తకళల మేళ సందర్శకులను ఆకట్టుకుంటుంది. కార్పెట్స్, ఖాదీ షర్ట్స్, కలంకారీ, గొల్లబామ, పోచంపల్లి, గద్వాల్, వేంకటగిరి చీరలు, మెటల్ క్రాఫ్ట్, లెతెర్ క్రాఫ్ట్, మధుబని పెయింటింగ్స్, బొబ్బిన్ లేస్ వర్క్స్, మరిఎన్నో వివిధ రాష్ట్రాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, శ్రీ రంగనాథం, ముద్దుగారే యశోద, ఓం సర్వాణి, జయ జయ దుర్గే, అన్నమాచార్య కీర్తనలు, శ్యామల మీనాక్షి, సీత కళ్యాణం మొదలైన అంశాలను చైత్ర, రూప, హరిణి, రిషిత, సమీక్షిత, శ్రీనిక, ప్రణీత, దక్ష, యుక్తశ్రీ, మోక్షిత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రజా పోరాటాల నూరేళ్ల రథసారధి సిపిఐ పార్టీ

-సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి
-దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ...
-చౌటుప్పల్ కేంద్రానికి చేరుకున్న సీపీఐ ప్రచార బస్ జాత...
-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి
-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





**చౌటుప్పల్.నవంబర్ 19. ప్రభాత సూర్య :** వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సీపీఐ పార్టీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ, సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత చౌటుప్పల్ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడుతూ... భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అన్నారు. బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని, పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి,అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా, 100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని, అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు ఉన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు కమ్యూనిస్టులు తిప్పి కొట్టాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని, త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ... దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని, అంటరానితనం కుల, మతాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చ్చనగోని గాలయ్య, ఎండీ. ఇమ్రాన్, బోడ సుదర్శన్, దుబ్బాక భాస్కర్, పగిల్ల మోహనరెడ్డి, కలకొండ సంజీవ, కొండూరి వెంకటేష్,పిల్లి శంకర్, ఉడుత రామలింగం, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది వసంతాల ఉత్సవాలు బస్సు జాత



**నల్గొండ నవంబర్ 19 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో బుధవారం గద్వాల నుండి ప్రారంభమైన సిపిఐ ప్రచార బస్సు జాతకు నల్గొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యులు,, కామ్రేడ్ ఎం బాల నరసింహ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడారు భారతదేశంలో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశానికి సంపూర్ణం స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు విరోచితమైన పోరాటాలు చేసింది బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ. ఈ జాత తిరిగే ప్రాంతాలలో జరుగు సభలలో అన్ని వర్గాల ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొని జాతర విజయవంతం చేయగలరని డిసెంబర్ 26వ తేదీన ఉద్యమాల ఖిల్లా అయిన ఖమ్మం పట్టణంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు తెలుపగలరని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కార్యదర్శి ఆదిరెడ్డి, శ్రవణ్,, ఆర్ రెడ్డి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, రామచందర్, నరసింహ, కె ఎస్ రెడ్డి, ముత్యాలు, శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో పంటల కొనుగోళ్లపై విస్తృత సమీక్ష

కలెక్టర్ ప్రావీణ్య సూచనలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 19 :**2025 26 సీజన్‌లో పత్తి, ధాన్యం తదితర పంటల కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖలతో విడివిడిగా సమీక్షలు నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశాల్లో పౌరసరఫరాల శాఖ , సహకారశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025 26 సీజన్ పత్తి సాగు, దిగుబడిపై సమగ్ర అంచనా ప్రకారం, పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు మార్కెటింగ్ యార్డుల పరిధిలోని 24 జిన్నింగ్ మిల్లుల నుండి చేయాలని అన్నారు. పత్తి అమ్మకానికి ఆధార్ ప్రామాణికత తప్పనిసరి అని, చెల్లింపులు రైతుల ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి యంత్రాలు, వసతులు, భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నాయో లీగల్ మెట్రాలజీ శాఖ పర్యవేక్షణలో పరిశీలించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు మిల్లులను సందర్శించి భద్రత సూచనలు ఇవ్వాలని సూచించారు. రైతుల కోసం తాగునీరు, కనీస వసతులు కల్పించడమే కాకుండా, టోకెన్ సిస్టమ్ అమలు చేసి కొనుగోలు వ్యవస్థను క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. అంతేకాక, రైతులు కిసాన్ కంపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసి నిర్ణీత సమయానికి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. 2025 26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలు, ప్యాడి క్లీనర్లు, తార్పాలిన్లు, మాచర్ మిషన్లు, గన్ని సంచులు, లారీలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గోనెసంచులను రైతులకు నేరుగా ఇవ్వకుండా, కొలత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలు కొనుగోలు వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే స్వీకరించి ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటాచ్మెంట్‌లో ఉన్న నిర్దిష్ట రైస్ మిల్లర్లకే పీపీసీ సెంటర్ నిర్వాహకులు ధాన్యం పంపాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సోయా చిక్కుడు 7, మొక్కజొన్న 9 కొనుగోలు కేంద్రాలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అన్ని పంటల కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా పంటల కొనుగోళ్లు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు . భూసేకరణ పనులు వేగవంతం చేయాలి రెవెన్యూ శాఖ పై దృష్టి రీజినల్ రింగ్ రోడ్ ( ట్రిబుల్ ఆర్ ), రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌లు ( ఆర్వోబిఎస్), నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ (నింజ్) వంటి కీలక ప్రాజెక్టుల భూసేకరణపై కూడా కలెక్టర్ సమీక్షించారు. భూసేకరణలో ప్రజల హక్కులు కాపాడుకునేలా ,రైతులకు న్యాయం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని, మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. విక్రయ విలువలను ఆధారంగా పరిగణించి భూసేకరణను న్యాయంగా పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ బాల సరోజ ,డి ఏం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ ,సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా , నిమ్జ్ ప్రత్యేక అధికారిని విశాలాక్షి ,మార్కెటింగ్ శాఖ అధికారులు , సంబంధితశాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

-రాజీవ్ గాంధీ స్మారక భవనంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు
-మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజ్ గౌడ్



**చౌటుప్పల్. నవంబర్ 19. ప్రభాత సూర్య:** దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ అన్నారు.భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ భారత దేశంలో పేద, బడుగు, బలహీన మైనార్టీ వర్గాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదే అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని ఆమె దేశ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహ, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, చౌటుప్పల్ మండల నాయకులు, చౌటుప్పల్ మున్సిపాల్ నాయకులు, పెయింటర్ యూనియన్ డివిజన్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన త్యాగాలను మరువలేం

విద్యార్థుల పరీక్ష రుసుములు చెల్లించి ఔదార్యాన్ని చాటిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (ప్రభాత సూర్య) :** భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ఏకక మహిళా ఇందిరా గాంధీ అని ఎన్ ఎస్ యు ఐ నాయకులు గులాబ్ జాన్ అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా షాపూర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా పిలుస్తానని అన్నారు. షాపూర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 88 మంది విద్యార్థుల పరీక్ష రుసుములను స్వయంగా చెల్లించి, ఆ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. అదనంగా పదవ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించే విద్యార్థికి ఉన్నత విద్య కోసం సహాయం అందిస్తానని గొల్ల జాన్ తెలిపారు. ఇందిరా దేశ నిర్మాణంలో చేసిన కృషి, పేదల సంక్షేమానికి చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు, దేశ భద్రత అభివృద్ధికి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆమె నాయకత్వం భారత యువతకు స్ఫూర్తి ప్రదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు అమ్మానాన్నల ఆశలు నిలబెట్టాలని, గురువుల మాటలు గౌరవించాలని అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు వ్యక్తిగత నైపుణ్య శిక్షణ తరగతులు అవసరం విద్యార్థులకు చదువుతో పాటు విలువలు, సంస్కారం తప్పనిసరి. తల్లిదండ్రులు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి. మనల్ని నిస్వార్థంగా ప్రేమించేది అమ్మానాన్నలు, గురువులే. నేడు కొంతమంది యువత డ్రగ్స్, చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. ప్రభుత్వం డ్రగ్స్ భూతాన్ని నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. అమ్మానాన్నలు మనపై పెట్టుకున్న ఆశలను గుర్తుంచుకొని లక్ష్యసాధన దిశగా కష్టపడాలి, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని గొల్ల జాన్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, నాయకులు రితివిక్, సాద్విక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరధుడికి అడుగడుగున జల నివాళి

-చింతల భూపాల్ రెడ్డి అంతిమ యాత్రలో వినూత్న సంఘటన
-బిందెలతో నీళ్లు తెచ్చి ధార పోసిన మహిళలు



**చౌటుప్పల్.నవంబర్ 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణంలో గత 15 సంవత్సరాల క్రితం వేసవికాలం నీటి ఎద్దడి విపరీతంగా ఉండేది. ప్రజల బాధను అర్థం చేసుకున్న కమ్యూనిస్టు నేతగా, ఆనాటి గ్రామ సర్పంచిగా తన వ్యవసాయ పొలంలో పొట్టకు వచ్చిన వరి చేనును కాదని ప్రజల దాహార్తి తీర్చడమే ధ్యేయంగా ఆలోచించిన మహోన్నత వ్యక్తి చింతల భూపాల్ రెడ్డి. నాడు 15 ఏళ్ల క్రితం ఎండాకాలంలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న చౌటుప్పల్ ప్రజానీకానికి దాహార్తి తీర్చడంలో స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. బుధవారం ఆయన అంతిమయాత్ర చౌటుప్పల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న సమయంలో ఓ కాలనీలో మహిళలు బిందెలతో నీళ్లు తీసుకొచ్చి అంతిమయాత్రలో భూపాల్ రెడ్డి వాహనానికి నీళ్లు ధార పోశారు. నాడు ప్రజల గొంతును తడిపిన భూపాల్ రెడ్డి పార్థివ దేహ అంతిమయాత్ర కొనసాగుతున్న సమయంలో దారి పొడవున నీళ్లు పోసి నివాళులు అర్పించి ఆ అపర భగీరధుడికి ఘన నివాళులర్పించారు. నిజమైన ప్రజానాయకుడు ప్రజల కోసం ఆలోచన చేస్తే భూపాల్ రెడ్డికి దక్కిన గౌరవమే దక్కుతుందని ప్రజలు తమ అభిప్రాయ వ్యక్తం చేశారు.

## మరింత ఆలస్యం కానున్న అన్ని బైకుల్లో ఏబీఎస్

అన్ని ద్విచక్ర వాహనాల్లో జనవరి 1 నుంచి యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్స్ (ఏబీఎస్) తప్పనిసరి చేయడానికి ఉద్దేశించిన గడువును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసే అవకాశం ఉంది. ప్రధాన ద్విచక్ర వాహన తయారీ కంపెనీలతో జరిగిన అనేక రౌండ్ల చర్చల తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఏబీఎస్ అమలుకు మరింత సమయం కావాలని కంపెనీలు కోరాయి. ఈ ఏడాది జూన్‌లో ఏబీఎస్ తప్పనిసరి నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ, ఇంత తక్కువ సమయంలో అవసరమైన మార్పులు చేయడం, విడిభాగాల లభ్యత వంటి సమస్యల గురించి కంపెనీలు ప్రభుత్వానికి వివరించాయి. దీనికోసం కనీసం ఏడాది సమయం కావాలని అభ్యర్థించాయి. ప్రస్తుతం 125సీసీ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలకు మాత్రమే ఏబీఎస్ తప్పనిసరి నిబంధన ఉంది. అయితే, 125సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న వాటికి కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ (సీబీఎస్) ఉంది. సాధారణంగా 125సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న టూవీలర్ల ధరలు తక్కువగా ఉంటాయి. ఏబీఎస్ తప్పనిసరి అనే నిబంధన కారణంగా ధరలు గణనీయంగా పెరుగుతాయి. దీనివల్ల ఈ విభాగంలో డిమాండ్

## ఎంజేపీటీ పాఠశాలకు ప్రింటర్ అందజేసిన దాస్ సేవాసమితి

**చౌటుప్పల్. నవంబర్ 19. ప్రభాత సూర్య,:** చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలకు బుధవారం దాస్ సేవా సమితి ప్రెసిడెంట్ గాయత్రి గుప్తా, సివిల్ ఇంజనీర్ జీ సాయి కిరణ్, అకౌంటెంట్ విజేత శర్మ ల చేతుల మీదుగా ప్రింటర్ ను పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ దాస్ సేవాసమితి ప్రెసిడెంట్ గాయత్రి గుప్తా కు, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్, రజిత లు పాల్గొన్నారు.



# పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష రద్దు

-మొదటిపేజీ తరువాయి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని బుధవారం నెక్లెస్ రోడ్డులోని ఆమె విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) ప్రతినిధులనుద్దేశించి రేవంత్ మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమానంతరం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల్లోని ఎస్ హెచ్‌జీల సభ్యులతోనూ ఆయన మాట్లాడారు



**ఇందిర స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పాలన**

'ఉక్కు మహిళగా పేరొందిన ఇందిరాగాంధీ భారత్ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేశారు. భారత్‌కు బలమైన నాయకత్వాన్ని అందించారు. ఆమె స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. 2034 నాటికి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తోంది. 1,000 బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సౌర విద్యుత్ ప్రాజెక్టులు పెట్టించాం. పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించాం. వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. రాయితీపై సిలిండర్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వైఎస్సార్ హయాంలో 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తే..ప్రస్తుత ప్రజా ప్రభుత్వం 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల మేర ఆర్థికసాయం అందిస్తోంది. యూనిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడంతో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరింది. ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాలకే అప్పజెప్పాం. తాజాగా 'తెలంగాణ సారె'పేరిట రెండు విడతల్లో కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం..'అని సీఎం చెప్పారు.

**ప్రతి మహిళకు చీర అందాలి**

'తెలంగాణ సారె'కోసం ఆర్నెల్ల క్రితం చీరలు ఆర్డర్ చేస్తే.. ఇప్పటివరకు 65 లక్షల చీరలు మాత్రమే అందాయి. అందువల్ల తొలి విడత కింద డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ చీరలు పంపిణీ చేస్తాం. మిగతా 35 లక్షల చీరలు రెండో విడతలో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, జీహెచ్‌ఎంసీ పరిధిలో పంపిణీ చేస్తాం. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో మహిళలకు ఎన్నో రకాల ఆశలు పెట్టి అడియాసలు చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ప్రతి హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తోంది. చీరల పంపిణీ బాధ్యత మంత్రి సీతక్కకు అప్పగిస్తున్నా. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ జరిపి ప్రతి మహిళకు చీర అందేలా చర్యలు తీసుకోవాలి.

**అంతా ఈ చీరలు ధరించాలి..**

మంత్రులు, ఎమ్మెల్యేల సతీమణులకు కూడా చీరలు పంపిణీ చేయాలి. అయితే వాటికి మాత్రం బిల్లులు తీసుకోవాలి. రాష్ట్రంలోని మహిళా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారిణులు కూడా ఈ చీరలు ధరించాలి. బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి.. ఆ చీరలతో ఫొటోలు దిగి వాటిని అప్‌లోడ్ చేసే వీలు కల్పించాలి..'అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**పండుగ వాతావరణంలో నిర్వహించాలి**

ఎస్‌హెచ్‌జీల సభ్యులతో మాట్లాడుతున్న సందర్భంగా..మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల వస్తువులను ఈ%–%కామర్స్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లోకి తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో అధికారులు సంప్రదింపులు జరపాలని రేవంత్ ఆదేశించారు. 'చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి కలెక్టర్లు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. 'మహిళా ఉన్నతి %–% తెలంగాణ ప్రగతి'పేరిట చీరల పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలి. ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి. చీర అందించే సమయంలో ఆధార్ నంబర్ తీసుకోవాలి. ముఖ గుర్తింపు చేపట్టాలి..'అని ముఖ్యమంత్రి సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవం పెంచాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందిస్తున్నామని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంక్‌లు రుణాలు ఇచ్చేందుకు సంఘాల దగ్గరకే వస్తున్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా ఐదు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లకు సీఎం చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

**మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది...**

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 'బాగా నడుస్తోందని, నెలకు రూ.4 లక్షల రాబడి ఉందని ఆమె తెలిపారు. ఇతర జిల్లాల నుంచి సంఘాలను అక్కడకు తీసుకెళ్లి వారి పని తీరు.. రాబడిని ప్రత్యక్షంగా చూపాలని కలెక్టర్లకు సీఎం సూచించారు.


**చీరల డిజైన్లు బాగున్నాయి**

తమకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చాయని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి చీరలు ఇవ్వడంతో తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం కలుగుతోందని కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు.

# ఫ్లాట్ నంబర్ 1903.. ఐబొమ్మ రవి కేసులో
# మరిన్ని షాకింగ్ విషయాలు

హైదరాబాద్

'ఐబొమ్మ'సహా పదుల సంఖ్యలో పైరసీ వెబ్‌సైట్లు నిర్వహించి, హైదరాబాద్ సైబర్ క్రైమ్ అధికారులకు చిక్కిన ఇమ్మడి రవి పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ మేరకు నాంపల్లి న్యాయస్థానం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని దర్యాప్తు అధికారులు గురువారం కస్టడీలోకి తీసుకుని ఐదు రోజులపాటు విచారించనున్నారు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసులు అతడి నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టారు. పైరసీ సర్వర్లు ఎక్కడెక్కడ ఉంచాడు? ఆయా వ్యవహారాల్లో సహకరించింది ఎవరు.. ఇతర సాంకేతిక అంశాలపై ప్రశ్నించనున్నారు. మరోపక్క ఆరేళ్లలో 21 వేల చిత్రాలను పైరసీ చేసిన, బెట్టింగ్/గేమింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇమ్మడి రవి ఆర్థికాంశాలపైనా అధికారులు దృష్టి పెట్టారు. ఇప్పటికే హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్న కొన్ని స్థిరాస్తుల్ని గుర్తించారు. అతడు పౌరసత్వం తీసుకున్న కరేబియన్ దీవుల్లోని దేశమైన సెయింట్ కిట్స్ అండ్ నెవీస్‌లోనూ కొన్ని ఆస్తులు ఖరీదు చేసినట్లు అనుమానిస్తున్న అధికారులు ఆ కోణంలోనూ విచారించనున్నారు.




**ఏడాదిలోనే హోంలోన్ క్లోజ్...**

పైరసీ, బెట్టింగ్ దందా ద్వారా రవి భారీ మొత్తం ఆర్జించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబీకులకు దూరంగా ఉంటున్న రవి ఓ సమీప బంధువుతో మాత్రం సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించారు. వివిధ సందర్భాల్లో ఆ బంధువు రవి ఖాతాకు రూ.కోటి బదిలీ చేసినట్లు ఆధారాలు సేకరించారు. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. 2018 నుంచి పైరసీ వెబ్‌సైట్లు నిర్వహిస్తున్న రవి మూసాపేట్‌లోని రెయిన్‌బో విస్టా అపార్ట్‌మెంట్‌లోని ఎ%–%బ్లాక్‌లోని 1903 ఫ్లాట్‌ను 2019లో ఖరీదు చేశాడు. ఆ సమయంలో కేవలం కొంత మొత్తం చెల్లించిన అతడు.. మిగిలింది హోంలోన్ తీసుకున్నాడు. అయితే కేవలం ఏడాదిలోనే ఆ లోన్‌ను రవి క్లియర్ చేసినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఇప్పటివరకు రవికి సంబంధించిన ఆరు బ్యాంకు ఖాతాలను విశ్లేషించిన పోలీసులు వాటిలో రూ.28 కోట్ల లావాదేవీలు గుర్తించారు. దాదాపు మరో 25 బ్యాంకు ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు. బిట్ కాయిన్ల రూపంలోనూ భారీ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసు కస్టడీలో భాగంగా పోలీసులు రవికి సంబంధించిన క్రిప్టో కరెన్సీ వాలెట్స్ వివరాలు సేకరించనున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో 'జెరియాట్రిక్' వార్డులు

హైదరాబాద్

వృద్ధాప్యంలో వచ్చే జబ్బులకు చికిత్స.. ఇతర మానసిక, శారీరక సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో అన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయనున్నారు. పెరిగిన జీవన ప్రమాణాలతో ఆయురార్థం వృద్ధి చెందుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విదేశాల తరహాలో మన దగ్గర కూడా వృద్ధుల కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ ప్రోగ్రాం ఫర్ హెల్త్ కేర్ ఆబఫ్ ది ఎల్డర్లీ (ఎన్‌పీహెచ్‌సీఈ) పథకం ద్వారా జిల్లా ఆస్పత్రులలో జెరియాట్రిక్ ఓపీడీలు , ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. ఇప్పటికే రాజస్తాన్‌లో 'రామశ్రే'పేరుతో 49 జిల్లా ప్రభుత్వ ఆస్పత్రులలో జెరియాట్రిక్ వార్డులు ప్రారంభమయ్యాయి. కేరళలో తాలుకా, జిల్లా స్థాయి ప్రభుత్వ ఆస్పత్రుల్లో జెరియాట్రిక్ క్లినిక్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కోవలోనే మన రాష్ట్రంలో కూడా ఎన్‌పీహెచ్‌సీఈ పథకంతో అనుసంధానం చేస్తూ 33 జిల్లా ఆస్పత్రులతోపాటు హైదరాబాద్‌లోని అన్ని జనరల్ ఆస్పత్రుల్లో జెరియాట్రిక్ సేవలు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే జిల్లాల్లో వార్డుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లు వైద్యారోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

**65 ఏళ్లు పైబడిన వృద్ధుల సేవల కోసం**

65 ఏళ్ల పైబడిన వృద్ధులు సాధారణ జనరల్ ఆస్పత్రులకు రావడం ఇబ్బందిగా మారింది. సాధారణ రోగుల తరహాలో వారికి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు అందించలేని పరిస్థితి ఎదురవుతోంది. బెడ్లు, ఫ్లోరింగ్, మెట్లు ఎక్కే పరిస్థితి కష్టంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆస్పత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్‌లలోనే వృద్ధులకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేసిన ఫోర్లు, బెడ్లు, చైర్లు ఇతర పరికరాలతో ఈ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే వృద్ధుల్లో ఎక్కువగా జ్ఞాపక శక్తి సమస్యలు, పార్కిన్సన్స్, ఎముకల బలహీనత, కింద పడిపోవడం వంటి సమస్యలు ఉంటాయి కాబట్టి ఆయా జబ్బులకు చికిత్స అందించేలా డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులోఉంచాలని ఆరోగ్య శాఖ నిర్ణయించింది. వృద్ధులకు అవసరమైన ఫిజియోథెరపీ, న్యూట్రిషన్ కౌన్సెలింగ్, నర్సింగ్ కేర్ వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. వృద్ధుల ఆరోగ్యం విషయంలో నిరంతర పర్యవేక్షణ, సమయానికి మందులు అందించడం,రిహాబిలిటేషన్ సదుపాయాలు కల్పిస్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు ప్రత్యేకఆదేశాలు ఇచ్చి, ఆయా ప్రాంతాల్లో క్లినిక్‌లకు వచ్చే వృద్ధుల్లో పైన పేర్కొన్న సమస్యలతో బాధపడేవారిని జిల్లా ఆస్పత్రుల్లోని జెరియాట్రిక్ వార్డులకు రిఫర్ చేసేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహఆదేశించారు.

**పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తాం: మంత్రి దామోదర**

పేద, మధ్యతరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులను కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపై మంత్రి సమీక్షించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్‌లో బుధవారం జరిగిన ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చొంగ్తూ, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా..

-మొదటిపేజీ తరువాయి

చెప్పడమేకాక, భవిష్యత్ తరాలకు మేలు చేకూరేలా ఏ విధమైన పునాదులు వేయబోతున్నాం, రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దబోయే విషయాలను ప్రపంచానికి విజన్ డాక్యుమెంట్ ద్వారా వివరించనున్నట్టు తెలిపారు.

**'రింగ్'పూర్తయితే..**

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 13 శాతం జీడీపీగా తెలంగాణను నిలపడం అసాధారణమేనని, దీన్ని సాధించేందుకే విజన్ డాక్యుమెంట్‌ను పకడ్బందీగా సిద్ధం చేయాలని భట్టి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మంచి వాతావరణం, తక్కువ ధరలకే నైపుణ్యం కలిగిన మానవ వనరులున్నాయని, ఫార్మా, ఐటీ రంగాలకు దేశంలోనే హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ అంశాలన్నింటికీ విజన్ డాక్యుమెంట్‌లో చోటు కల్పించాలని వివరించారు. రూ.36 వేల కోట్లతో చేపట్టే రీజినల్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణతో పోటీపడలేదని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య 39 రేడియల్ రోడ్లు, వాటిని కలుపుతూ పెద్ద సంఖ్యలో ఇండ్రస్టియల్ క్లస్టర్లు రానున్నాయని వివరించారు. వీటి ద్వారా పెద్ద మొత్తంలో పెట్టుబడులు రానున్నాయన్నారు. దేశంలోని ప్రముఖ నిపుణులను, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన సీఈఓలను ఆహ్వానించి గ్లోబల్ సమ్మిట్‌ను పెద్ద పండుగలా నిర్వహించనున్నామని, వారి సలహాలను స్వీకరిస్తామని భట్టి చెప్పారు. గురువారం అన్ని శాఖల కార్యదర్శులు మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తీసుకురావాలని కోరారు.

**ఫైనల్‌గా సీఎం కసరత్తు**

సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజులు కూర్చుని కసరత్తు చేసి విజన్ డాక్యుమెంట్‌కు ఆమోదం తెలియజేస్తారని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.85 వేల కోట్లతో చేపడుతున్న పనులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణతో పోటీ పడలేదన్నారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో డ్వాక్రా మహిళలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మహిళలకు అందజేసిందని చెప్పారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, ఉన్నతాధికారులు సంజయ్ కుమార్, వికాస్ రాజ్, శ్రీధర్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, హరీశ్, బుద్ధ ప్రకాష్, కృష్ణ భాస్కర్, ముషారఫ్ అలీ, నాగిరెడ్డి, చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

**మొత్తం 9 కమిటీలు..**

గ్లోబల్ సమ్మిట్ కోసం హాస్పిటాలిటీ అండ్ లాజిస్టిక్స్, ఫుడ్ అండ్ కల్చరల్, డిజిటల్ మార్కెటింగ్ అండ్ మీడియా, కంటెంట్ క్రియేషన్ అండ్ ఐఈసీ, సెక్యూరిటీ అండ్ ప్రొటోకాల్, ఎంవోయూలు, ప్రకటనలు, ప్రోగ్రాం డిజైన్ సమన్వయం, ఇన్విటేషన్స్ అండ్ ఔట్‌రీచ్ కమిటీలను ఏర్పాటు చేశారు.

# 26న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్?




-మొదటిపేజీ తరువాయి

ఖరారుకు ప్రభుత్వం ఆదేశించనుంది. ఆ వెంటనే రెండురోజుల్లోనే జిల్లాస్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులు, ఎండీఓలు పంచాయతీల వారీగా రిజర్వేషన్లను రెడీ చేస్తారు. ఒకవేళ 26న ఈ షెడ్యూల్ విడుదలైన పక్షంలో డిసెంబర్ 2, 3 వారాల్లోగా లేదా ఎక్కువలో ఎక్కువగా డిసెంబర్ 20%–%25వ తేదీల్లోగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

మూడువిడతల్లో నిర్వహించే ఈ ఎన్నికలను మూడేసి రోజుల అంతరంతో నోటిఫికేషన్లు విడుదల చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ నెల 24న హైకోర్టులో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుపుతారన్న దానిపై తదుపరి విచారణ జరుగుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. 24న లేదా ఆ లోగానే ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నట్టుగా కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయనున్నట్టు అధికారవర్గాల సమాచారం. కోర్టు చేసే సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా వెంటనే చర్యలు చేపట్టేందుకు పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) సిద్ధంగా ఉన్నాయి.

**ఓటర్ల జాబితాలపై ఎస్ఈసీ ఆదేశాలు**

తాజాగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కేబినెట్ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటికే ఎస్ఈసీ కూడా ఎన్నికల సన్నాహాల్లో వేగం పెంచింది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు ముమ్మరం కాగా... గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని, గతంలో ప్రచురించిన జాబితాలోని లోపాలను వెంటనే సరిదిద్దాలనీ జిల్లా పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణీకుముదిని ఆదేశించారు. ఈ ఏడాది జూలై 1 అర్హత తేదీగా నిర్ణయించి, అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా.. గత సెప్టెంబర్ 2న వార్డుల వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదాను ప్రకటించారు. అందులో ఓటర్లు ఒక వార్డు నుంచి మరో వార్డుకు మారడం, మ్యాపింగ్‌లో తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని తాజా ఉత్తర్వుల్లో ఎస్ఈసీ సూచించారు పంచాయతీ రాజ్ చట్టం%–%2018 ప్రకారం.. ఓటర్ల జాబితాను పరిశీలించి, వార్డుల వారీగా ఓటర్లను రీ%–%అరేంజ్ చేసి మళ్లీ ప్రచురించాలని డీపీఓలను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ పూర్తవ్వగానే.. ఏ క్షణమైనా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది. 31 జిల్లాల్లో 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బుధవారం ఈ మేరకు ఎస్ఈసీ ఓ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డీపీఓలను ఎస్ఈసీ ఆదేశించింది.

**గ్రామపంచాయతీల్లో ఓటర్ల జాబితా**

రీ%–%పబ్లికేషన్‌కు సంబంధించిన దశలు ఇలా...

ఓటర్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ, వార్డుల మ్యా పింగ్‌లో తప్పుల సవరణ (అడ్రస్‌లో మార్పు లేకుండా కేవలం వార్డు మార్పులు మాత్రమే) అవకాశం కల్పించింది.

గురువారం.. సెప్టెంబర్ 2న జీపీ/వార్డు/పోలింగ్‌స్టేషన్ వారీగా ప్రచురించిన ఓటర్ల జాబితాల్లో మిస్ మ్యాపింగ్‌పై ఓటర్ల నుంచి దరఖాస్తు స్వీకరణ, వాటి పరిశీలన

22వ తేదీన అందిన ఫిర్యాదులు, అభ్యర్థనలు, అభ్యంతరాలను సంబంధిత డీపీఓల ద్వారా పరిష్కారం

23వ తేదీన సంబంధిత గ్రామపంచాయతీల్లో ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాల రీ%–%పబ్లికేషన్, అదే రోజు మారిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్లను తిరిగి ప్రచురించాలి

# సాయి మార్గంలో నడుద్దాం..



పుట్టపర్తి

'భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదు.. దైవ ఆశీర్వాదం. భౌతికంగా మనతో లేకున్నా ఆయన ప్రేమ, బోధనలు, సేవాస్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నాయి. సత్యసాయి చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి..'అని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం పుట్టపర్తి చేరుకున్న ప్రధాని మోదీ తొలుత భగవాన్ మహా సమాధి వద్ద నివాళు లర్పించారు. అనంతరం స్థానిక హిల్ వ్యూ స్టేడియంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతను మానవ సేవకు పునాదిగా చేసిన మహానుభావుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. 'సాయిరామ్..'అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని.. పవిత్ర భూమి పుట్టపర్తిలో గడపడం తనకు ఆధ్యాత్మిక, భావోద్వేగ అనుభూతిని కలిగిస్తున్నాయన్నారు. బాబా శతజయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణెం, పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు.

**సేవ, ఆధ్యాత్మికత వేర్వేరు కాదని..**

'లవ్ ఆల్.. సర్వ్ ఆల్..'అని చెప్పిన శ్రీసత్యసాయి మాటలు ప్రేమను సేవగా మార్చే ఆధ్యాత్మిక సందేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. బాబా బోధనలు పుస్తకాలు, ఆశ్రమ గోడలకే పరిమితం కాలేదన్నారు. పట్టణాల నుంచి గిరిజన ప్రాంతాల వరకు విద్య, ఆరోగ్య, సేవా రంగాల్లో ఆయన చేపట్టిన కార్యక్రమాలు కోట్ల మంది గుండెల్లో ఉన్నాయన్నారు.

రాయలసీమకు తాగునీరు అందించేందుకు 3,000 కి.మీ మేర పైప్‌లైన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ భూకంప సమయంలో సత్యసాయి సేవాదళ్ సేవలను ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించారు. ఒడిశాలో వరద బాధితులకు వెయ్యి ఇళ్ల నిర్మాణం సాయి సంస్థల సేవకు నిదర్శనమన్నారు. బిల్లింగ్ కౌంటర్ లేని ఆసుపత్రుల ద్వారా సేవలందించడం సత్యసాయి ట్రస్టుకే సాధ్యమని ప్రశంసించారు.

**20 వేల మందికి సుకన్య యోజన ఖాతాలు**

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదేళ్ల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించారు. దాదాపు 20 వేల మంది బ్యాంకు ఖాతాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో వంద గోవులను పేద రైతులకు దానం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని ప్రధాని చెప్పారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జి.కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, సినీనటి ఐశ్వర్య బచ్చన్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యక్ష దైవ స్వరూపం సాయి: సీఎం చంద్రబాబు**

భగవాన్ శ్రీసత్యసాయి బాబా భూమిపై మనం చూసిన దైవ స్వరూపమని, ప్రజలకు ప్రేమ, సేవ, శాంతి, సౌభాగ్య మార్గాలను చూపించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'లవ్ ఆల్.. సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవర్..'అని చెప్పిన సాయి మాటలు ప్రపంచానికి దిక్సూచిలా మారాయన్నారు. బాబా శతజయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా ప్రకటించడం ఎంతో గౌరవంగా ఉందన్నారు.

నాస్తికులను కూడా ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించిన సత్యసాయి సమ్మోహన శక్తి అరుదైనదన్నారు. వందలాది దేశాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆయన దివ్య అనుగ్రహం లభించిందన్నారు. సత్యసాయి సంస్థల ద్వారా అందుతున్న సేవలు ప్రపంచానికే ఆదర్శమని చెప్పారు.

**జన్మభూమి మాత్రమే కాదు.. కర్మభూమి కూడా %-% ఆర్‌జే రత్నాకర్**

పుట్టపర్తి.. భగవాన్ సత్యసాయి జన్మభూమి మాత్రమే కాదు, ఆయన కర్మభూమి కూడా అని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ, మానవతా విలువలను ఇక్కడి నుంచే ప్రసారం చేశారన్నారు. సత్యసాయి విద్యాసంస్థల్లో చదివిన వేలాది మంది ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. భగవాన్ బోధించిన ప్రేమ, సేవ, ధర్మం మార్గాన్ని భవిష్యత్ తరాలకు మరింతగా విస్తరించడం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రధాన ధ్యేయమన్నారు.

**బాబా తోడుంటే భయం ఉండదు: సచిన్ టెండూల్కర్**

సత్యసాయి బాబా తనకు చిన్నతనం నుంచే దైవ సంబంధం లాంటి అనుభూతిని ఇచ్చారని క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ చెప్పారు. తాను ఐదేళ్ల వయసులో ఉన్నప్పుడు బాల సత్యసాయిలా ఉన్నావని అందరూ చెప్పేవారన్నారు. తర్వాత బాబాతో ఏర్పడిన అనుబంధం ఆ మాటలకు అర్థం చూపిందన్నారు. 1990లో బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి దర్శనం పొందిన సందర్భాన్ని ఎన్నటికీ మరువలేనన్నారు.

మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహం ఉందో బాబా ముందుగానే చెప్పేవారని తెలిపారు. ఇది నమ్మశక్యం కాకపోయినా.. తాను అనుభవించిన సత్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా బోధనలు తన జీవితాన్ని ప్రభావితం చేశాయన్నారు. 2011 వరల్డ్ కప్ సమయంలో అపారమైన అంచనాలు, ఒత్తిడి ఉండేవని సచిన్ గుర్తు చేసుకున్నారు.

బెంగళూరులో తమ క్యాంపు జరుగుతున్నప్పుడు బాబా ఫోన్ చేసి ఒక పుస్తకం పంపించానని చెప్పారని, అది తనలో అనూహ్యమైన విశ్వాసాన్ని నింపిందని తెలిపారు. 2011లో ముంబైలో ఇండియా%-%శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్‌లో భారత జట్టు గెలిచి ట్రోఫీ అందుకోవడం తన జీవితంలో గోల్డెన్ మూవ్‌మెంట్ అన్నారు. బాబా మన వెంట ఉంటే భయం అనే మాట ఉండదని, ఆయనను స్మరించడం ఆశీర్వాదం లాంటిదని సచిన్ చెప్పారు.

**ఆయన సేవ బతికే ఉంది: ఐశ్వర్య బచ్చన్**

'భగవాన్ సత్యసాయిబాబా దివ్య స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హృదయాల్లో సజీవంగా ఉంది. ఆయన ప్రేమ, సేవ, దయకు సరిహద్దుల్లేవు. మానవసేవే మాధవసేవ అని చేసి చూపించారు. బాబా చేసిన ప్రజాసేవ, ప్రేమ, దయ, పరిపూర్ణత ప్రపంచానికి ఆదర్శం'అని ప్రముఖ సినీనటి ఐశ్వర్య బచ్చన్ పేర్కొన్నారు. భగవాన్ బోధించిన క్రమశిక్షణ, అంకితభావం, భక్తి, దృఢ సంకల్పం, వివేకం అనే ఐదు సూత్రాలు మన జీవితానికి దిక్సూచిలా నిలుస్తాయన్నారు.

విద్య, వైద్య సేవల్లో సత్యసాయి సంస్థల సేవలు అమూల్యమని తెలిపారు. బాల వికాస్ స్కూళ్లలో నైతిక బోధనలు భవిష్యత్ తరాలకు వెలుగులు చూపుతున్నాయన్నారు. పుట్టపర్తి, వైట్‌ఫీల్డ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వైద్యం పూర్తి ఉచితంగా అందించడం బాబా కరుణామయ హృదయానికి నిదర్శనమన్నారు. జలసేవ, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారతలో బాబా చేపట్టిన కార్యక్రమాలు చరిత్రాత్మకమని అన్నారు.

**22న పుట్టపర్తికి రాష్ట్రపతి ముర్ము**

సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు ఈనెల 22న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో జరుగుతున్న సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలకు హాజరవుతారని రాష్ట్రపతి కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. శు క్రవారం హైదరాబాద్‌లో 'భారతీయ కళామహోత్సవ్%-%2025'ను రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. అనంతరం శనివారం పుట్టపర్తికి వెళ్లనున్నట్టు రాష్ట్రపతి కార్యాలయం వివరించింది.

# సేంద్రియ వ్యవసాయంలో గ్లోబల్ హబ్‌గా భారత్

చెన్నై/కోయంబత్తూరు

సేంద్రియ వ్యవసాయ రంగంలో మన దేశం గ్లోబల్ హబ్‌గా మారడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. సేంద్రియ సాగు మన సంప్రదాయమేనని గుర్తుచేశారు. ప్రకృతి హిత సేద్యానికి భారత్ పుట్టినిట్లు అని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రపంచానికి కేంద్రంగా మారే దిశగా వేగంగా దూసుకెళ్తోందని వెల్లడించారు. నేటి యువత వ్యవసాయ రంగంపై మక్కువ చూపుతున్నారని, ఆధునిక, లాభదాయక ఉపాధి అవకాశంగా భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయంలోకి యువత ఎక్కువగా ప్రవేశిస్తే గ్రామీణ ఆర్థిక రంగానికి ఎంతగానో మేలు జరుగుతుందని ఉద్ఘాటించారు. బుధవారం తమిళనాడులోని కోయంబత్తూరులో 'దక్షిణభారత సహజ సాగు సదస్సు%-%2025'ను, ప్రదర్శనను ప్రధాని మోదీ ప్రారంభించారు.

సేంద్రియ వ్యవసాయ రంగంలో ఉత్తమ సేవలను అందిస్తున్న వారికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పీఎం%-%కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత సొమ్మును ప్రధానమంత్రి విడుదల చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 9 కోట్ల మందికిపైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.18 వేల కోట్లకుపైగా నిధులు జమ చేశారు. పీఎం%-%కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటిదాకా రూ.4 లక్షల కోట్లకుపైగా సొమ్మును



రైతులకు అందజేసినట్లు వెల్లడించారు.

**భూమాతను కాపాడుకుందాం..**

గత 11 ఏళ్లలో మన సాగు రంగం ఎన్నో మార్పులకు లోనైందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. మన దేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు రెండు రెట్లు పెరిగాయని చెప్పారు. వ్యవసాయ ఆధునీకరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతాంగానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు(కేసీసీ) పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10 లక్షల కోట్ల సాయం అందినట్లు పేర్కొన్నారు. జీవ ఎరువులపై జీఎస్టీ తగ్గింపుతో అన్నదాతలకు లబ్ధి చేకూరుతోందని హర్షం వ్యక్తంచేశారు. సేంద్రీయ సాగు దిశగా రైతులను మళ్లించడానికి ఏడాది క్రితం 'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్'ను ప్రారంభించామని గుర్తుచేశారు. లక్షలాది మంది రైతులు దీనితో అనుసంధానమయ్యారని చెప్పారు. దక్షిణ భారతదేశ రైతులు పంచగవ్య, జీవామృతం, బీజామృతంతో పంటలు సాగు చేస్తున్నారని ప్రశంసించారు. భూమాతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

**ఒక ఉద్యమంగా మారాలి**

ప్రకృతి వ్యవసాయం తన హృదయానికి దగ్గరైందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. 21వ శతాబ్దంలో ఈ తరహా సేద్యాన్ని భారీగా విస్తరింపజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆహారానికి డిమాండ్ పెరుగుతుండడంతో పంటల సాగులో రసాయనాల వాడకం మితి మీరుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, పంటల సాగు వ్యయం కూడా విపరీతంగా పెరుగుతోందని పేర్కొన్నారు. అందుకే పంటల వైవిధ్యం, ప్రకృతి వ్యవసాయంపై రైతన్నలు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయం మనకు కొత్తేమీ కాదని, ఇది మన సంప్రదాయాల మూలాల్లోనే ఉందని వివరించారు. మన దేశ వాతావరణానికి ఇది చక్కగా సరిపోతుందన్నారు. ప్రకృతి సేద్యం ఒక ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు.

## త్వరలో అందుబాటులోకి కొత్త ఆధార్

న్యూఢిల్లీ

'ఆధార్ కార్డుదారుని ఫొటో, క్యూఆర్ కోడ్ మాత్రమే ఉండేలా ఆధార్ కార్డును రూపొందించాలన్న ఆలోచన చేస్తున్నాం. ఇది కార్డుదారుని వ్యక్తి సమాచార దుర్వినియోగాన్ని అరికడుతుంది. ప్రస్తుత చట్టాలకు విరుద్ధంగా అనుసరిస్తున్న ఆఫ్‌లైన్ ధ్రువీకరణ పద్ధతులను నిరుత్సాహపరుస్తుంది' అని ఉడాయ్ సీఈఓ భువనేశ్ కుమార్ తెలిపారు. మరో 18 నెలల్లో పూర్తిగా అమలులోకి వచ్చే వ్యక్తిగత డిజిటల్ సమాచార రక్షణ చట్టానికి అనుగుణంగా త్వరలోనే ఉడాయ్ కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో బ్యాంకులు, హోటళ్లు, ఫిన్‌టెక్ వంటి పలు భాగస్వామ్య సంస్థలతో ఉడాయ్ ఒక సమావేశాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించింది. ఈ సమావేశంఓ సీఈఓ మాట్లాడారు. "డిసెంబరులో కొత్త నిబంధనను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. కార్డు మీద ఏ వివరాలైనా ఎందుకు ఉండాలి? అన్నది ఒక ఆలోచన. దానిలో భాగంగానే కార్డుపై ఫొటో, క్యూఆర్ కోడ్. దుర్వినియోగం చేయాలనుకునే వాళ్లు దేనినైనా చేస్తూనే ఉంటారు. ఆఫ్‌లైన్ ధ్రువీకరణ పద్ధతిలో ఆధార్ నంబరును, బయోమెట్రిక్ వివరాలను అట్టిపెట్టుకోవడాన్ని ఆధార్ చట్టం నిరోధిస్తుంది. అయినప్పటికీ అనేక సంస్థలు ఆధార్ కార్డు ఫొటో కాపీని దాచిపెట్టుకుంటూనే ఉన్నాయి. అయితే డిసెంబరు 1నుంచి ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ పద్ధతులను నిరోధించే దిశగా ఉడాయ్ పనిచేస్తుంది. ఆధార్‌ని ఒక డాక్యుమెంటులా ఉపయోగంచడం కుదరదు. ధ్రువీకరణను క్యూఆర్ కోడ్‌తో కానీ, ఆధార్ నంబరుతో కానీ చేయాలి. ఉడాయ్ తీసుకువస్తున్న ఈ కొత్త యాప్‌తో చిరునామా, ఫోన్ నంబరు మార్పులు చేర్పులను స్వయంగా చేసుకోవచ్చు. ఈ యాప్‌లోని ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ దీనిని సులభతరం చేస్తుంది. ఎం ఆధార్ యాప్ స్థానంలో వచ్చే ఈ సరాకొత్త యాప్ వివిధ ప్రాంతాల్లో, అవసరాల్లో అథెంటికేషన్, వయస్సు ధ్రువీకరణ ప్రక్రియను మరింత సులభతరం చేస్తుంది" అని భువనేశ్ వివరించారు.

## ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం, 2021 రద్దు..




న్యూఢిల్లీ

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం, 2021ని బుధవారం సుప్రీంకోర్టు రద్దు చేస్తూ ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. చట్టంలోని కీలక నిబంధనలపై తీవ్ర అభ్యంతరం తెలియచేస్తూ గతంలో న్యాయస్థానం కొట్టివేసిన నిబంధనలను స్వల్ప మార్పులతో కేంద్రం పునరుద్ధరించిందని ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం తప్పుపట్టింది. పిటిషనర్లు సవాలు చేసిన చట్టంలోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలను, న్యాయవ్యవస్థ స్వేచ్ఛను ఉల్లంఘించాయని, ఈ కారణంగా వీటిని కొనసాగించడం కుదరదని ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రిబ్యునళ్ల సంస్కరణల ఆర్డినెన్సును, 2021 చట్టానికి చెందిన నిబంధనలను న్యాయస్థానం అధ్యయనం చేసిందని, గతంలో కొట్టివేసిన నిబంధనలనే స్వల్ప మార్పుతో మళ్లీ తీసుకువచ్చినట్లు గుర్తించిందని ధర్మాసనం తెలిపింది. గతంలో ఇచ్చిన తీర్పులలో గుర్తించిన లోపాలను పరిష్కరించకుండా న్యాయపరమైన సాంప్రదాయాలను శాసనపరంగా అతిక్రమించడానికి పార్లమెంట్ ప్రయత్నించిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

పెండింగ్ కేసులను పరిష్కరించడం కేవలం న్యాయవ్యవస్థ బాధ్యత మాత్రమే కాదని, కార్యనిర్వాహక, శాసన వ్యవస్థలు కూడా ఆ బరువును పంచుకోవలసి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగపరమైన స్వేచ్ఛను పరిరక్షించేందుకు ట్రిబ్యునళ్లను దెబ్బతీసే చట్ట నిబంధనలు న్యాయవ్యవస్థ ఆదేశాలను గౌరవించాలని ధర్మాసనం పునరుద్ఘాటించింది. ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం, 2021ని సవాలు చేస్తూ మద్రాసు బార్ అసోసియేషన్, కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ దాఖలు చేసిన పిటిషన్లపై ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. తీర్పు ఇచ్చిన రోజు నుంచి నాలుగు నెలల్లో జాతీయ ట్రిబ్యునల్ కమిషన్‌ని కేంద్రం నెలకొల్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రిబ్యునళ్ల నిర్వహణ, నియామకాలు, పరిపాలనలో స్వేచ్ఛ, పారదర్శకత, ఏకరూపత ఉండేందుకు నిర్మాణాత్మక రక్షణ వ్యవస్థ అవసరమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ సభ్యుల పదవీ కాలంపై తన ఇదివరకటి ఆదేశాలను కోర్టు పునరుద్ధరిస్తూ ఇన్‌కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(ఐటీఏటీ), కస్టమ్స్, ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (సీటీఎస్‌టీఏటీ) సభ్యులు 62 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగతారని, వాటి ఛైర్‌పర్సన్లు, అధ్యక్షులు 65 ఏళ్ల వయసు వరకు కొనసాగతారని ధర్మాసనం తెలిపింది.

## ఉపాధి హామీ పనిదినాల్లో తగ్గుదల



న్యూఢిల్లీ

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద పనిదినాలు రాన్రానూ తగ్గిపోతున్నాయి. సామాజిక కార్యకర్తలు, విద్యావంతులతో కూడిన లిబ్‌టెక్ ఇండియా విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, 2023–24 ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య కాలంలో 178.1 కోట్ల పనిదినాలు నమోదయ్యాయి. 2024–25లో ఇదే కాలంలో 25.6 శాతం తగ్గి, 150.1 కోట్లు మాత్రమే నమోదయ్యాయి. ఈ ఏడాది ఇదే కాలంలో 11.7 శాతం తగ్గి, 132.5 కోట్ల పనిదినాలు మాత్రమే నమోదయ్యాయి. 2024–25తో పోల్చుకుంటే, 2025–26లో కేవలం ఎనిమిది రాష్ట్రాల్లో మాత్రమే పనిదినాలు పెరిగాయి. 11 రాష్ట్రాల్లో తగ్గిపోయాయి. పశ్చిమ బెంగాల్‌లో పనిదినాలు రికార్డు కాలేదు. ఉత్తరాఖండ్ (54.3 శాతం), తెలంగాణ (47.6 శాతం)లలో 2025–26లో పనిదినాలు భారీగా తగ్గిపోయాయి. జార?ండ్ (56.4 శాతం), మధ్యప్రదేశ్ (30.5 శాతం)లలో పెరిగాయి.


భారీగా కూలీల తొలగింపు: లిబ్‌టెక్ సీనియర్ రిసెర్చర్ ముక్కెర రాహుల్ మాట్లాడుతూ, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఎక్కువ మందిని తొలగించారని, తక్కువ మందిని చేర్చారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం కింద కూలీలకు ఈ–కేవైసీ తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించడంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని లిబ్‌టెక్ ఇండియా కార్యకర్తలు చెప్పారు.



# మరో మోసం..
# మొన్న అదితీ ఇప్పుడు శ్రియ


టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%-% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?రు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

## ఏడాదిన్నర తర్వాత..
## థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేళ్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



# వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.